COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamlavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేదీ : 01 అక్టోబర్, 2020.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : విశాఖ జిల్లా అనంతగిరి మండలం, రొంపల్లి పంచాయతీలో కాళ్ళవాపు వ్యాధితో మరణించడాన్ని నివారించాలని కోరుతూ...**

విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన అనంతగిరి మండలం, రొంపల్లి పంచాయతీ కరకవలస గ్రామంలో 5 గురు గిరిజనులు కాళ్ళవాపు వ్యాధితో మరణించారు. మరో 20 మంది గిరిజనులు వైద్యం కోసం విశాఖ కెజిహెచ్‌లో చేరారు. ఈ వ్యాధి న్యూట్రిషనల్ బెరి (పౌష్టికాహార లేమి వల్ల వచ్చేది) తినే ఆహారం, త్రాగునీరు వల్ల వస్తుందని వైద్యులు తెలియజేశారు. ఈ వ్యాధిపై అధ్యయనం చేయడం కోసం 24 సెప్టెంబర్, 2020న రెండు రోజులపాటు 7గురు సిపిఐ(యం) పార్టీ కార్యకర్తలు, స్థానికులతో దళాలుగా ఏర్పడి రొంపల్లి పంచాయతీలో ఉన్న 14 గ్రామాల్లో సర్వే చేయడం జరిగింది. ఈ పంచాయతీ మొత్తం జనాభా 1920 మంది. సిపిఐ(యం) పార్టీ నాయకులు 452 కుటుంబాలను కలిసి 370 మంది ఇచ్చిన వాంగ్మూలాన్ని రికార్డు చేసారు. అనంతగిరి మండల కేంద్రానికి 70 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామాలు ఉన్నాయి. ఏ చిన్న సమస్య ఉన్నా మండల కేంద్రానికి రావాలంటే విజయనగరం జిల్లా మీదుగా 70 కిలోమీటర్ల ప్రయాణం చేసి రావాలి. విజయనగరం జిల్లా విజయనగరం జిల్లా గజపతినగరం, మెంటాడ గ్రామాలకు ఈ గ్రామాలు దగ్గరగా ఉన్నాయి. ఇవి నాన్ షెడ్యూల్ గ్రామాలు కావడంతో ఐటిడిఎ అధికారులు పట్టించుకోవడం లేదు. వైద్యం, సంతలు మరియు ఇతర పనులు, అవసరాల కోసం విజయనగరం జిల్లా వెళ్తుంటారని తెలియజేశారు.

రొంపల్లి పంచాయితీ కేంద్రానికి 40 కిలోమీటర్లు దూరంలో భీమవరం పిహెచ్‌సి ఉంది. రొంపల్లి గ్రామానికి తప్ప మిగిలిన గ్రామాలకు అంబులెన్స్ వెళ్ళదు. ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా బైక్ లేదా ఆటో ప్రయాణమే దిక్కు. వర్షం వస్తే డోలి మోత తప్ప ఎలాంటి రవాణా సౌకర్యం లేదని తెలిపారు. అనారోగ్యం వస్తే ఎక్కువగా విజయనగరం జిల్లా మెంటాడలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి లేదా గజపతినగరం సిహెచ్‌సి కి వెళ్తున్నారు. వీరంతా ఎక్కువగా ఆర్ఎంపి డాక్టర్ల వైద్యంపైనే ఆధారపడుతున్నారు. వైద్యానికి ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది. ప్రతి సంవత్సరం మలేరియా, టైఫాయిడ్, పచ్చ కామెర్లు వంటి వ్యాధులు వస్తున్నాయని ఆ గ్రామాల ప్రజలు తెలియజేశారు. మూలవలస గ్రామంలో ఏడుగురికి, సొట్టడవలస గ్రామంలో నలుగురికి టిబి (క్షయ) వ్యాధి ఉంది. పెదరాబ గ్రామంలో సహాయ ఆరోగ్య కేంద్రం (సబ్ సెంటర్) వున్నా సిబ్బంది రావడంలేదు.

రొంపల్లి, పెదరాబ గ్రామాల్లో 2017 లో 20 వేల లీటర్లు కెపాసిటీతో 32 లక్షలు అంచనా విలువతో వాటర్ ట్యాంక్‌లు నిర్మించారు. వీటికి కరెంటు సప్లై లేక పనిచేయడంలేదు. మరో ఐదు వేల లీటర్లు మినీ వాటర్ ట్యాంక్‌లు నాలుగు వున్నాయి. అవి పనిచేయకపోవడంతో 9 గ్రామాల ప్రజలు కలుషిత ఊటగెడ్డల నీరు త్రాగుతున్నారు. ఈ గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో కూడా ఈ వ్యాధి కొన్ని గ్రామాల్లో గతంలో వచ్చింది. కావున తక్షణం రొంపెల్లి గ్రామ పంచాయతీలో కాళ్ళవాపు వ్యాధి నివారణకు పరిశోధన, ఇతర నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. గిరిజన ప్రాంతాల్లో ప్రాణాంతకంగా ఉన్న ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు అవసరం అని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి